# బంధం

ఆకాశమంత పెళ్ళిపందిరి.

రంగురంగుల విద్యుద్దీపాలు.

శుభసూచకాన్ని గుర్తుచేసే మధురమైన సన్నాయి పాటలు.

గుభాలించే రంగురంగుల పూలతో అలంకరించిన వివాహవేదిక. ఆ వేదిక ప్రాంగణమంతా జనంతో నిండిపోయింది. వేదికపై బ్రాహ్మణ పుంగవుల మంత్రోచ్చారణలు.

ఉన్నట్టుండి ఒక్కమారుగా మంగళవాయిద్యాలు మారుమ్రోగాయి. మాంగల్యధారణ జరిగిపోయింది. ఆహ్వానితుల సమక్షంలో పెళ్ళి జరిగింది.

కొంతసేపటికి రాధ తల్లి సావిత్రి దృష్టి ఓ చాకులాంటి అబ్బాయిపై మళ్ళింది. అందరూ అటు వైపు వెళ్ళారు. ముద్దబంతి పువ్వులా కూర్చున్న మోహన్‌ను చూసి ఇంటల్లుడుగా చేసుకోవాలని ముచ్చటపడింది. మోహన్ కూడా తల ఊపగానే ఆలశ్యం చెయ్యకుండా వెళ్ళి, మోహన్‌ని దత్తతగా ఇమ్మని అడిగారు. పైసా ఖర్చులేకుండా ఈ పెళ్ళి జరిపిస్తామన్నారు. 'అమ్మాయి చక్కనిది ఆస్తి ఎంతో ఉంది, ఒక్కగానొక్క' కూతురు. పైగా పైసా ఖర్చులేదు. ఈ రోజులలో అబ్బాయి పెళ్ళి చెయ్యడం సామాన్యమయిన విషయమా? ఎదిగిన అబ్బాయిని ఇంట్లో పెట్టుకొని మేము మాత్రం ఆ గుండెలమీద కుంపటిని, ఎంతకాలం మోయగలమన్నారు. ఇంకెందుకు ఆలోచించటం? పెళ్ళి ఖాయమైపోయింది. పిల్లాడు అమాయకుడని, నిదానస్తుడని, తెలిసి ఆనందంతో రాధ గంతులు వేయసాగింది. ఓ మంచి సాంప్రదాయం గల ఓ వ్యక్తికి భార్యగా కాబోతున్న తన అదృష్టానికి పొంగిపోయింది. ఇద్దరూ ఈడూజోడూ కలిసిన జంటమె. ఆ పెదుమవారికి పెళ్ళిచూపు లన్నారు. ఇద్దర్నీ ఓ చోట కలిపారు. చూసుకోమన్నారు. మాట్లాడుకోమన్నారు. అమ్మాయికి అబ్బాయి, అబ్బాయికి అమ్మాయి నచ్చింది. అంతకంటే ఏంకావాలి? మోహన్ రాధను తదేకంగా చూస్తున్నాడు.

"ఏమండీ! నన్ను - పెళ్ళిచేసుకుంటారా?" అంది.

"దేవత దిగివచ్చి, అనుగ్రహిస్తే కాదంటానా?" అన్నాడు.

"నిజం!"

"ఒట్టు"

"మిమ్మలను ఒకటడగనా" మందహాసంతో అంది.

"చెప్పండి"

"మీరు నిజంగా నన్ను ప్రేమిస్తూ ఇల్లరికాన్ని ఒప్పుకున్నారా లేక ఇది కేవలం వయసుతెచ్చిన ఆకర్షణా?"

"ఇది వట్టి వయసు తెచ్చిన ఆకర్షణే అయితే ఇంత దూరం వచ్చేవాడిని కాదు" అన్నాడు.

"నువ్వు చిన్నదానివైనా ఈ చీరలో పెద్దమ్మాయికి మల్లే కన్పిస్తున్నావు ఏమిటా రహస్యం?" మరీ అన్నాడు.

"మీరు ఫాకు బాగానచ్చారు. మీ ప్రశ్నకు జవాబు మన పెళ్ళి అయిన తరువాత చెపుతాను" అంది.

"నేనొక ప్రశ్న వేస్తానండి! శోభనం గదిలో నవదంపతులు పందుకొని ఏంచేస్తారు? చెప్పగలరా!" అంది.

మోహన్ తటపటాయించాడు. చివరికి అర్థంకాక, "నేను బ్రహ్మచారిని, పైగా అమాయకుణ్ణి. మీరన్నట్టు మన పెళ్ళి అయిన తరువాతే నే చెప్పగలను" అన్నాడు.

"భలే చమత్కారులే... ఇంద్రియాలు బలవత్తరమైనవి. బ్రహ్మచారులకే కాక, మహామహులను కూడా మూడు చెరువుల నీళ్ళు త్రాగిస్తాయి తెలుసా... జాగ్రత్త" అంటూ నవ్వుతూ వెళ్ళిపోయింది.

★ ★ ★ ★

తొలి సంధ్యా వెలుగులో పక్షులు చెట్లమీది నుంచి గుంపులు గుంపులుగా లేస్తున్నాయి. చుక్కలు పరచుకున్న ఆకాశం క్రింద సరస్సు నిర్జనంగా నిశ్శబ్దంగా వుంది. ఆ నవదంపతులు అనుకోకుండా ఓ గెస్ట్‌హౌజ్‌లో కలిశారు. ఆమెను చూడగానే ఇతనికి సిగ్గు ముంచుకొచ్చింది. తలదించుకున్నాడు. ఆ అమ్మాయి అదేపనిగా చిరునవ్వుతో అతని వైపే వచ్చి కూర్చుంది. మృదువుగా అతని తలని పైకెత్తింది. కళ్ళు మూసుకొని వున్నాడు మోహన్. ఆ అమాయకత్వం అతని కనురెప్పల మీద రాసినట్టుగా కనిపించింది, రాధకి. ఇంకాస్త దగ్గరకు జరిగింది. మోహన్ తన ముసిముసినవ్వుల్ని దాచుకుంటున్నాడు. తన రెండు చేతులతో అతని చెవుల వెనుక భాగాన్ని పట్టుకుని, తలని ముందుకు వంచింది. మోహన్ బుగ్గలని తన పెదవులతో మృదుమధురంగా స్పృశించింది. క్రమంగా రాధ పెదవులు సున్నితంగా అతని ముఖంలోని అన్నిభాగాలను తాకసాగాయి. అతని గడ్డంపై నుండి పైకి ప్రయాణం చేసి అతని పెదవుల మీద ఆగాయి. చిన్నగా మూలిగాడు మోహన్. కాని, కళ్ళు తెరవలేదు. మందర సున్నితంగా, ఆత్రంగా కలుసుకున్నాయి ఇద్దరి పెదాలు. రాధ కూడా అప్రయత్నంగా కళ్ళుమూసింది. తన ప్రయత్నం లేకుండానే మోహన్ రెండుచేతులూ రాధ భుజాలను పట్టుకున్నాయి. ఆ తొలిమధురిమని ఇద్దరూ తన్మయత్వంగా అనుభవిస్తుండిపోయారు. దాదాపు అయిదు నిముషాల తర్వాత ఇద్దరూ ఒకరి కళ్ళలోకి మరొకరు కాసేపు చూసుకున్నారు. ఎంతో ఆయాసంగా వూపిరి పీలుస్తున్న మోహన్ గట్టిగా మూలిగాడు. రాధ చేతులని దూరంగా తోసేస్తూ అన్నాడు మగతగా.

"వద్దు ప్లీజ్"

రాధ చేతులు మళ్ళీ యధాస్థానానికి వెళ్ళాయి.

"వద్దు" అన్నాడు మోహన్.

"నిన్ను ప్రేమిస్తున్నాను" చెప్పింది రాధ అరమరిక లేకుండా.

రాధ నుంచి దూరంగా జరిగి, చెరగిన నుదుటిమీద పడ్డ జుట్టుని వెనక్కి తోసుకొని చూస్తూ చెప్పాడు "ఇంకవద్దు" అని.

అంతలో రాధ తేరుకొని, "మోహన్! నీవట్టి అమాయకుడవు. నీ పేరు వట్టి మోహన్ కాదు చంద్రమోహన్ అంటే బాగుంటుంది. ఆ పేరులోనే వుంది అమాయకత్వం. నేనిప్పటి నుంచి నిన్ను చంద్రమోహన్ అని పిలుస్తాను ఏమంటారు!" నవ్వుతూ అంది.

"మీ ఇష్టం" చిలిపిగా అన్నాడు.

శీలం విషయంలో అతనికి మహాపెద్ద అభిప్రాయముంది. శీలం ఆడదానికి ఎంత ముఖ్యమో... మగాడికి కూడ అంతే ముఖ్యమంటాడు. శీలం పోయిన మగవాడి నెవరూ పెళ్ళిచేసుకోరన్న భయమూ అతనికుంది. అందుకే, తన శీలాన్ని చెరువులో చేపపిల్లలా, పంజరంలో చిలకలా, భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నాడు. మగవాడు మందారం పువ్వులాంటి వాడు. అవసరం ఉన్నంత వరకు తలలో పెట్టుకొని అవసరం తీరాక అవతల పారేస్తుంటారు ఆడవాళ్ళు. ఆ విషయం మోహన్ నిరంతరం స్మరించుకుంటాడు. ఆడది తిరిగి చెడిపోతే మగవాడు తిరక్క చెడతాడని అతని నమ్మకం. ఎంతో నిగ్రహంతో వ్యవహరించిన మోహన్ ఆ క్షణంలో మెత్తబడిపోయాడు. పెళ్ళికి ముందు తనకిలాంటివి నచ్చవని, అమ్మాయి అబ్బాయి పవిత్రంగా ఉండాలనీ, ఆమెను శతవిధాలా ప్రార్థించాడు. "ఎలాగూ మనం పెళ్ళి చేసుకోబోతున్నాం గదా? భయమెందుకు? నిన్ను తప్పక పెళ్ళి చేసుకుంటాను. నన్ను నమ్ము అని రాధ మోహన్‌ని ప్రోత్సహించింది. ఆ రాధ మాటను నమ్మి, మోహన్ మెత్తబడి ముద్దుపెట్టేచ్చుకున్నాడు. "అలా చూడకు, ఓ పురుషుని ఓ స్త్రీ పెళ్ళికాకుండా ముద్దుపెట్టుకోవడం తప్పు అన్నకాలం చెల్లిపోయింది. ముద్దువల్ల ఎవరీ శీలం చెడదు. ఒకరికొకర్ని ఇంకాస్త దగ్గర చేస్తుంది ముద్దు" అంది రాధ.

అంతకు ముందున్న ఏదో దూరం పూర్తిగా మాయమయినట్టుగా అనిపించింది. ఇద్దరికీ, "టైమైంది వెళ్ళాలి రేపు మా ఇంటికి రండి! వస్తారు కదూ... చీరియో" వెళ్ళింది రాధ. ఈమె పేరుకు తగ్గట్టు చాలా ఇంపుగా వుంటుంది. వెన్నెలకన్నా తెల్లగా, మంచుకన్నా స్వచ్ఛంగా గులాబికన్నా అందంగా వుంటుంది.

★ ★ ★ ★

వస్తానన్న నా రాకకోసం అరగంటనించి రాధ ఎదురుచూస్తుంటుందని ఆత్రంగా వెళ్ళాడు మోహన్.

## అనంతరామ చంద్రయ్య

రాధ యింటికి వెళ్ళడానికి మోహన్ కాస్త సిగ్గుపడ్డాడు. అతనిలో ఏవేవో ఆలోచనలు, ఏవో జ్ఞాపకాలు, లోలోన మెదులుతున్నాయి. ఆ ఇంటి గుమ్మం దగ్గరికెళ్ళి నిలిచాడు. రాధ అలికిడి లేదు. మంచం మీద వెల్లకిలాపడి ఎందుకో నానా హైరాన పడుతుంది సావిత్రి. ఏమిటని దగ్గరికెళ్ళాడు. ఆమె నుండి ఏదో సన్నని మూలుగు వినిపించింది. అడుగుల చప్పుడును బట్టి గ్రహించింది. కాని, చూడలేదు. కళ్ళు గట్టిగా మూసుకొని వుంది. ఆమె మనసు ఉద్వేగంతో ఉరకలు వేస్తోంది. ఎవరికోసమో ఆరాట పడుతున్నట్టు, చెలరేగిన ఆ ఆరాటం ఆపుకోలేక, కళ్ళు తెరవబోయింది కాని కళ్ళరెప్పలు అతుక్కున్నాయి. భారంగా కళ్ళు తెరచి చూసింది. ఆమె చూపులో ఏవేవో గోచరిస్తున్నాయి. ఎక్స్‌రే చూపుల్లా గుచ్చుకుంటున్నాయి. ఆ మైకంలో ఆమె కదిలినట్టు కదిలింది. ఒక కాలు మడచి మళ్ళీ చాపింది. ఆ చాపడంలో ఆమె చీర చెంగు ప్రక్కకు తప్పుకుంది. ఆ దృశ్యాన్ని చూసి చటుక్కున కళ్ళు మూసుకున్నాడు. ఇంతకీ నన్ను రమ్మన్న రాధ ఎటువెళ్ళింది? అని ప్రశ్నించుకున్నాడు. ఇప్పుడు ఏం చేయాలో తోచక ఆ ఇంటినుండే డాక్టర్‌కు ఫోన్‌చేశాడు ఉన్నపళంగ రమ్మని. మాటల్లోనే వచ్చాడు డాక్టర్. ఆమెను స్టెతస్కోప్‌తో నిశితంగా పరిశీలించాడు ఆమె అలాగే హైరాన పడుతుంది. చివరికి చెప్పాడు డాక్టర్ ''మిస్టర్ మోహన్... ఆమె మానసికంగా బాధపడుతుంది. ఆమెకు మన మాటలు మరింత బాధ కలిగించవచ్చు. జీవితంలో తగిలిన ఎదురుదెబ్బలకు, ఆమె కృంగిపోతోంది. ఇది మందులకి లొంగని వ్యాధి. నిక్కచ్చిగా చెప్పాలంటే సెక్స్ లేక మానసికంగ ఆమె బాధపడుతోంది. ఆ వాంఛ తీర్చే వాళ్ళుండాలి ఇప్పుడు. లేనిచో ఆమె మానసికంగా మరింత కృంగిపోవచ్చును. ఇంకా ముదిరి ప్రాణాపాయ స్థితికి రావచ్చు. దానిపై మీ ఇష్టం.'' అన్నాడు.

ఏదీ పాలుపోలేక నిర్లిప్తంగా ఉండిపోయాడు అతన్ని చూస్తూ.

''మోహన్ గారూ! ఎందుకు ఆలోచిస్తున్నారు? మన వల్ల ఒకరి జీవితం బాగుపడుతుందీ అంటే అంతకంటే మనకేం కావాలి! నువ్వు అవునంటే, ఆమె బ్రతికి బైట పడుతుంది. త్వరగా ఆలోచించుకో... నే వస్తాను'' వెళ్ళిపోయాడు. మోహన్ మనస్సు పరిపరిధాలుగా ఆలోచిస్తోంది. ఆమె కలయికతో 'నా జీవితం చీకటిపరదాలు తొలగించుకుని వెలుగులోకే వెళుతోందో ... లేక కారుచీకటిలో సమాధి అవుతుందో... తెలియని పరిస్థితిలో పడ్డాడు. ఆమెను చూస్తుంటే అతనిలో అలజడి రేగింది. గాలిహోరుకి పరదాలు ఆగకుండా ఎగురుతున్నాయి. ఆమె జీవితంలో ప్రవేశిస్తున్నాడు. కాని, ఈ చుట్టూ ఉన్న సమాజం ఈ అపూర్వ కలయికని ఏ విధంగా అర్థం చేసుకుంటుందో! మోహన్ మనసు తెగిన గాలిపటంలా... ఆలోచిస్తుంది. ఇక వెంటనే తలుపులు మూశాడు. వెళ్ళి మంచంపై పడి ఆమెను కౌగిట్లోకి తీసుకున్నాడు. ఆమెను నిశితంగ చూస్తున్నాడు. ఆమెకు పాతికేళ్ళు పైబడినా... పదిహేనేళ్ళ అమ్మాయిలా కనిపిస్తోంది. చామనఛాయ అయినా ఏదో ఆకర్షణ, ఎదిగీ ఎదగని ఒంపుసొంపులు తెల్లచీర తెల్లజాకెట్ వేసుకుంది. ఆమె అరవిరిసిన అందాన్ని పూర్తిగా చవిచూస్తున్నాడు. ఆమె పెదిమలని తన పెదిమలతో అదిమాడు. ఆమె కింది పెదిమని తన రెండు పెదిమల మధ్యా బిగించాడు. నాలిక కొనతో



అంచులని వెతికి రుచిచూడని మాధుర్యం ఏ మూలల్లో, ఏ తడితో, ఏ వల్ల మెరుపులకిందో దాగివున్నట్లు, నిమిషాలు గడచిపోతున్నా... ఊపిరి ఆగిపోతున్నా, వొళ్ళు వేడెక్కి మసిలిపోతున్నా, రక్తం పొంగి వొంటిని వుబ్బించి, కళ్ళల్లోనూ, కణతల్లోనూ పోట్లు పొడుస్తున్నా ఆమె పెదిమలు వొదలడు... వొదలలేదు. గాలిలేదు, వాళ్ళ వూపిరి తప్ప... వెలుగులేదు వాళ్ళ కళ్ళల్లో కాంతులు తప్ప. జగత్తులో వున్నది మన మిద్దరమే అని అత్తుక పోయారు.

ఇప్పుడిప్పుడే ఆమె కాస్త తేరుకుంది. అతని బిగికౌగిలికి తన వొంటినరాలను పట్టి వీణవాయిస్తున్నట్ల యింది సావిత్రికి. అతని స్పర్శ, అతని బిగియార కౌగిలి, ఆ వెచ్చదనం ఆమెను ఆవహించి, అతని కళ్ళల్లో దోబూచులాడాలనే వాంఛతో, పిచ్చెక్కి "మోహన్ నీ కోసమే బ్రతికాను" అంటూ అతన్ని తనవానిగా చేసుకుంది.

అలసి, సొమ్మసిల్లి ఆలింగనంలో అలసట తీర్చు కుంటున్నారు. తుఫాను రేగి అణిగిపోయింది. మనసంతా మల్లెపూల తేరుమీద తేలిపోతున్నట్లనిపించింది ఇద్దరికీ. అంతలో బయట వర్షం కురుస్తోంది. కిటికీలోంచి నీటి తుంపరులు గాలితోపాటు లోపలికి వస్తున్నాయి. "నా జీవితమంతా ఇలాగే నీ కౌగిట్లో కరిగి నలిగిపోవాలని" కిలకిల నవ్వింది సావిత్రి.

"నీ నవ్వు మీద ఓ ప్రణయకావ్యం రాయవచ్చు" అన్నాడు.

అంతలో కిటికీలోంచి ఎవరో చూచినట్టు అనిపిం చింది ఆమెకు... బిత్తరపోయింది. మైకంలోంచి తేరుకుని చెదరిన దుస్తుల్ని అలంకరణనీ సరిచేసుకుం టూ తొందరగా లేచికూర్చుంది సావిత్రి. అయినా ఎవరూ వచ్చినట్టు లేదు. ఆ అలికిడే లేదు. కాస్త తమాయించుకుని కాఫీ కోసం ఇంట్లో కెళ్ళింది సావిత్రి.

★ ★ ★ ★

బైటనుండి ఇంట్లోకి వెళుతున్న మోహన్‌కి కుర్చీలో కూర్చున్న రాధ కనిపించింది. కోపంతో బుసలు కొడుతున్న త్రాచులా వున్న కాబోయే భార్యవైపు ఒక్కసారి శాంతంగా చూసి, వెంటనే నిలువుటద్దం వైపు తిరిగి మౌనంగా తలదువ్వుకోసాగాడు. మోహన్ అతని మౌనం రాధను మరింత రెచ్చగొట్టింది.

"పెదవి విప్పి, మాట్లాడకుండా తప్పించుకోవాలను కుంటున్నారేమో... ఈ రోజు నా ప్రశ్నలకి సమాధానం చెబితేనే కాని, నాకు మనశ్శాంతి ఉండదు" అంది రాధ.

"నేను చేసింది, మీరు చూసిందేమిటో చెప్పండి" తల దువ్వుకోవడం పూర్తిచేసి, ఆ దువ్వెన డ్రెస్సింగ్ టేబుల్‌పై పెడుతూ రాధవైపు చూడకుండానే ప్రశ్నించాడు మోహన్.

"చెప్పడం వల్ల ప్రయోజనమేముంది?"


అందుకే నాటిని మీరు వేలెత్తి చూపించి ప్రయోజనం లేదు."

"అయినా మీ పనితీరు నాకు నచ్చటం లేదు."

"అది పరుల సుఖం కోసం కావచ్చు."

"అయినా నాటిని ఖండించకుండా వుండలేను."

"ఇలా అయితే మన జీవితాంతం......"




"కలిసి ఉండలేము! అంతేకదా!" అంది రాధ.

ఆ మాటకు మోహన్‌కు షాక్ తగిలినట్టుగా ఉలిక్కిపడ్డాడు.

"అంటే... మీ ఉద్దేశం? నా నుండి దూరం కావాలనుకుంటున్నారా?"

"కాదు... జరిగినదానికి జతచేయడం అనుచితమ నుకుంటున్నాను."

"ఏమిటి? మీరనేది?" అన్నాడు మోహన్.

"మాటలతో మభ్యపెట్టాలని చూడకంటి! నా ప్రశ్నకు సమాధానం కావాలి! నన్ను పెళ్ళిచేసుకుంటా నని మాటిచ్చి, మరోలా ఎందుకు ప్రవర్తించారు? నన్నెందుకు ఇరకాటంలో పడేస్తారు?" అంది.

"నేను నిన్ను ఇరకాటంలో పడేశానా?" ఆశ్చర్యంగా అన్నాడు మోహన్.

"అమాయకంగా నటించకండి. నేనెంతో సంస్కా రంగా పెరిగినదాన్ని. నాకు ఒకమంచి మొగుడురావా లని, నాకున్న సంస్కృతికి మరింత మెరుగులు దిద్దేవాడుడు నా జీవితంలో ప్రవేశించాలని నా చుట్టూ, చిక్కగా పేరుకున్నా నా మమతానురాగాలను సైతం మైమర పించే మహాపురుషుడు నా భర్త అవ్వాలని నేను కలలుగన్నాను. అయినా జరుగవలసింది జరిగిపోయింది. కాని, భర్త లేని మా అమ్మ ఈ విధంగా పాడయిపోవడం నేను సహించలేను. దీనికేదైన తరుణోపాయం ఆలోచిం చండి" అంది.

"అందుకు మనం ఏంచెయ్యగలం? ఏంచేస్తే బాగుంటుందో నువ్వే చెప్పు" అన్నాడు మోహన్.

"ఒక విధంగా ఏదో చెయ్యాలి! ఆలోచిస్తే ఈ స్థితికి, బాధ్యులం మనమే అవుతాము" అంది రాధ. అమాయకంగా చూస్తూండిపోయాడు.

అమాయకంగా వున్న మోహన్‌ను తట్టి మరీ అంది.

"అవును! మోహన్ మా నాన్నపోయి ఎన్నేళ్ళో అయింది. అయినా మా అమ్మ ఇటువంటి వికారపు పింత ఇంతకు ముందెప్పుడూ చెయ్యలేదు. మన పెళ్ళిచూపులు అయిన తరువాతనే మా అమ్మ ఇలా మారిపోయింది" అంది. రాధ అంత సున్నితంగా ఆలోచించడం, ఆ తెలివితేటలు, ఆ వాగ్ధోరణి మోహన్‌కు ఆనందం కలిగించింది.

"రాధా! ఏం చెయ్యాలనుకున్నావో... నువ్వే చెప్పు" అన్నాడు మురిపంగా.

"పోనీ మీ అమ్మకు మళ్ళీ పెళ్ళి చేద్దామా!" అతనే అన్నాడు.

"ఊహూ... లాభం లేదు. మళ్ళీ పెళ్ళికి మా అమ్మ ఒప్పుకోదు. మంచి వయసులో ఉన్నప్పుడే పెళ్ళిచేసుకుంటావనే వాళ్ళనే కసురుకున్నది. ఇప్పుడా మెకేం తక్కువైందనీ... అందం లేదా? అన్నాడు యదోచితంగా.

మోహన్ అన్నమాటలకు రాధ తలెత్తి చురుక్ అతనికళ్ళల్లోకి చూసింది. ఆ చూపుకు గతుక్కు మన్నాడు.

"మోహన్ నువ్వు, నన్ను ప్రేమించలేదనుకుందాం ... నన్ను కాకుండా మా అమ్మని, చేసుకోవడానికి నువ్వు ముందుకొచ్చేవాడివా" అడిగింది. చంద్ర మోహన్ తటపటాయించాడు. ఏంచెప్పాలో అర్థం కాలేదతనికి.

"అదికాదు రాధా! నేను... నేను నిన్నే పెళ్ళిచేసు కుంటాను" అన్నాడు. రాధ వైరాగ్యంతో కూడిన నవ్వునవ్వింది. "అవును నాకు అందముంది పైగా పెళ్ళికాలేదు. కనుక నన్ను......... ప్రేమించ గలిగావు. మా ఇంటికి ఇల్లరికం వచ్చి నన్ను పెళ్ళాడాలని సిద్ధపడ్డావు. కాని తనంత, పెద్దకూతురుండగా అమ్మని పెళ్ళిచేసుకోడానికి ఎవరొస్తారు? జీవితం అన్ని సిద్ధాం తాలకంటే బలీయమైనది. అత్యున్నతమైనది" అంది. మోహన్‌కు ఇది తెగే సమస్యలా కనుపించలేదు. రాధ ఉద్దేశ్యమూ అర్థంకాలేదు." మరింకేం చేద్దామంటావు? అడిగాడు అసహనంగా.

"నాకో ఆలోచన వచ్చింది" అంది.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగాడు మోహన్.

"అందుకు నీ సహాయం కావాలి! నువ్వు చేసింది నేను చూసింది పచ్చినిజం. ఇక దాచడమెందుకు? మీ గురించి నీతైనన్ని విషయాలు తెలుసుకున్నాకనే ఈ నిర్ణయం తీసుకున్నాను. మా అమ్మ భర్తలేని స్త్రీ ఇప్పుడు ఆమెను అమ్మగా తలంచడం లేదు. ఓ సాటి స్త్రీగా ఎంచుతున్నాను. ఆమె బ్రతుకుకు జీవంపోసే

భారం పూర్తిగా నీదేనని మనవి చేసుకుంటున్నాను. ఆ బాధ్యతను ప్రేమగా స్వీకరించమని అర్థిస్తూ, మా అమ్మను అంటే సావిత్రిని నిర్మలంగా నీ చేతిలో పెట్టి మీ ఇద్దరినీ నా తల్లిదండ్రులుగా భావిస్తాను. నీ చేతులమీదు గా మరో వరునితో నా పెళ్లి నిశ్చయించండి. అదే నా ఆఖరి కోరిక'' అంది పెద్ద ఆరిందలా. తలమీద పిడుగుపడ్డట్టయింది మోహన్‌కు. తలదించుకున్నాడు. అతనిగుండె సిగ్గుతో చితికిపోయింది. ఆలోచనలో పడిన మోహన్‌ను తట్టి ''ఏమిటి? ఆలోచిస్తున్నారు? అలనాడు శ్రీకృష్ణుడేం చేశాడు? మేనత్తతో సుఖభోగా ల్లో తేలియాడలేదా? దేవుడికి లేని అవినీతి నీకెందు కొచ్చింది? ఇక ఆలోచ్చి ప్రయోజనం లేదు అంది రాధ. రాధను తదేకంగా చూస్తూ నిర్లిప్తంగ తల ఊపాడు మోహన్. ఇక ఇద్దరు నిశ్చయించుకోవడం పూర్తి అయిపోయింది. కాని, సావిత్రిని ఎలా ఒప్పించడమనేది ఆలోచన!

★ ★ ★ ★

ఓ రోజు సాయంత్రం...

మోహన్ బాత్‌రూంలో స్నానం చేస్తున్నాడు. సావిత్రి వంటగదిలో వుంది. స్నానం చేస్తున్న మోహన్ చేతిలోని సబ్బు మెల్లగా నీళ్ళుపోయే తూములోకి జారిపోయింది.

''రాధా! సబ్బు తూములోకి జారిపోయింది. ఇంకో సబ్బుంటే తీసుకురా!'' అంటూ కేక వేశాడు. కేకేసిన మూడు నిముషాలకు సావిత్రి కొత్త సబ్బు తెచ్చి బయటినుండి చెయ్యిచాచి అందించింది. చూచిన చేతిని మణికట్టుదగ్గర పట్టుకొని బలంగా లోపలికి లాగాడు మోహన్. ఆ వూపుకి సావిత్రి బాత్‌రూంలోపలికి వచ్చేసింది. ''ఏం పనిది? అమ్మాయి చూస్తే ఏమనుకుంటుంది... ఒదులు'' అంది గాభరాగా.

వదలక ఆమె వెచ్చటి శరీరాన్ని పూర్తిగా ఆక్రమించుకున్నాడు. ఆమె వేడి వూపిరి అతన్ని నిలువునా కాల్చేస్తోంది. ఇద్దరు ఎంత దగ్గరైనా తనివి తీరటం లేదు. ఇంకా ఎక్కడికో... ఎక్కడికో చొచ్చుకుపోవాలనే ఆతృత. ఆమె కదలలేదు. అతడు వదల్లేదు. అతని ఒళ్ళంతా ఇష్టం వచ్చినట్టు చేతులతో తడిమి అతన్ని రెచ్చగొట్టింది. అంతే అతని మనసులో ఇంకే ఆలోచనా లేదు. చేతులు ఆమె నున్నటి పిరుదలపై వేశాడు.

కళ్ళు చీకట్లు కమ్మాయి, మనస్సు మొద్దుబారింది. ఆమె తలను గట్టిగా గుండెలకేసి అదుముకున్నాడు. సుఖాల అంచుల్లో తేలిమోతూ కొద్దిక్షణాల ప్రణయ సంగ్రామం.

కొన్ని క్షణాలు వారి మధ్య మౌనం నాట్యంచేసింది.

ఎవరూలేని ఏకాంతంలో పరస్పరం ఇద్దరూ హాయిగా స్నానాలు చేశారు.

''సావిత్రి...!''

''ఏమిటన్నట్లు చూసింది''

పెళ్ళిచేసుకునేది మీ అమ్మాయిని కాదు... నిన్ను అన్నాడు మోహన్. ఉలిక్కిపడింది సావిత్రి.

''ఆశ్చర్యపోతున్నావు కదూ అవును. ఆశ్చర్యంగానే ఉంటుంది. భర్త చనిపోయిన స్త్రీని పెళ్ళిచేసుకుంటా నంటే ఎవరికైనా ఆశ్చర్యంగానే ఉంటుంది.''

''మీరు తొందరపడుతున్నారు'' అతని కళ్ళలోకి చూస్తు అంది.

''తొందరపాటు కాదు సావిత్రి ఇది నా నిర్ణయం. నిమ్మల్నేదో ఉద్ధరిద్దామని కాదు, సాటి మనిషిగా చెబుతున్నాను. ఇంతకు ముందు జరిగిన సంఘటనలు మీ అమ్మాయికి తెలిసిపోయింది. యేదియేనాడు ఎవరికి యెలా ప్రాప్తించునో ఎవరేమి చెప్పగలరు. మన రాత ఇలా రాసిపెట్టి వుంది. నువ్వే నా అర్ధాంగివి.'' ఆమెకేసి చేతులు చాచాడు. ఆమె అతని వంక విభ్రమంగా చూసింది. కాంతిలేని ఆమె ముఖంలో కాంతి వచ్చింది. కొత్తపెళ్ళి కూతురిలా అడుగులో అడుగేసుకుంటూ అతన్ని చేరింది. వేదాంతిలా చిరునవ్వు నవ్వింది.

వెంటనే ఆమెను తన గుండెలకు అత్తుకుంటూ డ్రెస్సింగ్ టేబుల్‌పై ఉన్న కుంకుమబరిణ నుండి కుంకుమ తీసి సావిత్రి నొసటిపై దిద్దాడు. ఆరిపోయే ముందు వెలిగే దీపంలా వెలిగింది సావిత్రి ముఖం.

''మోడువారిన ఈ జీవితాన్ని, ఊపిరిపోసి, ప్రాణదాతవయ్యావు. మనుషుల్లో దేవుడుంటాడని నేని పుడు తెలుసుకున్నాను'' డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉన్న తన మంగళసూత్రాన్ని ఇచ్చింది. ఎక్కడో గుడి గంటలు మ్రోగాయి. సావిత్రి మెడలో మాంగళ్యాన్ని కట్టాడు మోహన్. కిటికీ అవతలనుంచి చూస్తున్న రాధ కళ్ళ నుండి ఆనందభాష్పాలు రాలాయి. అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి వారి పాదాలను తాకింది.

ఆ సమయం ఆ ఇంటి చరిత్రలో అతిముఖ్యమయిన సమయం.

★



## మల్లికా కృషి

కేవలం డాన్సుల పైనే దృష్టి కేంద్రీకరిస్తే సరిపోదు. మన చుట్టూ ఉన్న సమాజాన్ని గురించి కూడా పట్టించుకోవాలి అంటూ ప్రముఖ డాన్సర్, నటి, కవయిత్రి మల్లికా సారాభాయి 'సీతాస్ డాటర్స్' అనే ప్రదర్శన ద్వారా స్త్రీలకు మనోధైర్యాన్ని కలిగించే కృషి ప్రశంసనీయంగా చేస్తోంది.



## వీరిని ఆదుకోండి

ఈ ఫోటోలలో వున్న 22 సం.ల కుమారి జె. జయమ్మ, 19 సం.ల జె. మంగమ్మ ఇద్దరు అక్కచెల్లెళ్ళు. తండ్రి చనిపోయి పన్నెండు సంవత్సరాలైంది. అంగవైకల్యం వున్న ఈ చిన్నారులను ఆదుకొనవలసిందిగా కోరుతున్నాం. అలా ఆదుకునే స్వచ్ఛంద సంస్థలు — వ్యక్తులు వీరిని సంప్రదించ గలరు.

యం. యాదయ్య
కార్పెంటర్
ఇం.నెం.13–3–506/38/27
కేశవస్వామి నగర్
జియాగూడా, హైదరాబాద్–500 006



## ఏం కట్టుకోను?

ముగ్గురు యువతులు కుళాయి వద్ద చేరి తమ భర్తల గూర్చి గొప్పగా చెప్పుకుంటున్నారు.

హేమ: మా ఆయన జుట్టు నల్లగా నిగ నిగ లాడుతుంటుంది. అందుకే ఆయన కిష్టమైన నల్ల చీర నల్ల జాకెట్టు వేసుకుంటాను.

రమ: మా ఆయన జుట్టు తెల్లగా ఉంటుంది. అందుకే ఆయన కిష్టమైన తెల్ల చీర తెల్ల జాకెట్టు వేసుకుంటాను. అలా వేసుకుంటే ఆయన కెంత ఇష్టమో.

ఉమ: మా ఆయన తల పై వెంట్రుకలే ఉండవే. మరి నేనేం కట్టుకోను.

కటుకం భిక్షపతి; నాచినపల్లి